@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || ఆదివారం 23, మార్చి 2025 || పేజీలు: 04



## రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

- నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సిఎం
- రంజాన్ ఏర్పాట్లు చేయాలని ఆదేశం

2



## కోమటిరెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీస్..

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.



## మెట్రోరైల్ సమయం పొడిగింపు

- ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం

2

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

- ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు
- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి





- మనది ఒకే దేశం.. దానిని గౌరవిస్తాం.. కానీ పునర్విభజనను అంగీకరించం
- మరో 25 ఏళ్ల పాటు లోక్‌సభ సీట్లలో ఎటువంటి మార్పు తీసుకురావద్దు
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- తాజా జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్య పెంచాలి
- చెన్నై సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



చెన్నై/హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22: డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్య మంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని (మిగతా 2లో..)

## సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా.. తగ్గుతుంది..

- మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం
- సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన పౌరులమవుతాం
- డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సిఎం స్టాలిన్



చెన్నై, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22: జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో



## తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం



- నా మెడపై కత్తి పెట్టినా తెలంగాణ కోసం వెనక్కి తగ్గలేదు
- తెలంగాణను దోచుకునేందుకు కుట్రలు
- ఏపీలో చంద్రబాబు విజయం కూటమి వల్లే
- కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్
- ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం
- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

గజ్వేల్/హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22: రాబోయే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. సింగిల్‌గా పోటీ చేసి తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్టు స్పష్టం చేశారు. 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మసాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన పాదయాత్ర శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా కేసీఆర్ పాదయాత్ర బృందంతో సమావేశమై కీలక వ్యాఖ్యలు చేశారు. "బెల్లం ఉన్న చోట ఈగలు చేరినట్లుగా, తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. గత పది ఏళ్లుగా రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి కొనసాగింది. కానీ ఇప్పుడు తెలంగాణ సమస్యల (మిగతా 2లో..)

## మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు



- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం
- కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష : కేటీఆర్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22: కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మంద బలం ఆధారంగా నడవరాదు (మిగతా 2లో..)

## రూ.2లక్షల పైన ఉన్న వారికి రుణమాఫీ చేయం..

- రూ.2లక్షల రుణమాఫీ పూర్తయింది
- రుణభారం తగ్గించాం..
- రుణమాఫీ హామీ నెరవేర్చాం:వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




2

## ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

- 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసిన డీజీజీఐ
- రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22: ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థికశాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ (మిగతా 2లో..)



నేటి ఫోకస్ న్యూస్

ఆదివారం 23, మార్చి 2025

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర..

(మొదటి పేజీ తరువాయి..)

తెలం గాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉంద న్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు- పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు.

## సీట్లు తగ్గితే మన వాయిస్

# తగ్గుతుంది

(మొదటి పేజీ తరువాయి..)

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు.ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించ లేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని అన్నారు. ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన నేతలంతా హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, బిఆర్ఎస్ తరపున కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. ఇక కేరళ నుంచి ముఖ్యమంత్రి విజయన్, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ హాజరయ్యారు. ఏపీ నుంచి పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు.

# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు..

(మొదటి పేజీ తరువాయి..)

అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.



# తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్‌దే అధికారం

(మొదటి పేజీ తరువాయి..)

వలయంలో చిక్కుకుంది. తెలంగాణ హక్కుల కోసం పోరాడేది ఎప్పుడూ బీఆర్ఎస్ మాత్రమే," అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని, ఎన్నికల ముందు నోటికొచ్చినట్లు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని కేసీఆర్ విమర్శించారు. "ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. రైతు బంధు, కల్యాణ లక్ష్మి వంటి పథకాలు బీఆర్ఎస్ హయాంలోనే అమలయ్యాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోంది. ప్రజల్ని మభ్యపెట్టే కుట్రలను ఎండగట్టాలి," అని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రస్తావించిన కేసీఆర్, "ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. కానీ ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదు," అంటూ వ్యాఖ్యానించారు. "నా మెడపై కత్తి పెట్టినా తెలంగాణ కోసం వెనక్కి తగ్గలేదు. ఆనాడు ఇందిరా గాంధీ తెలంగాణను మోసం చేసింది. ఇప్పుడు మోడీ కూడా అదే తంతు ఆడుతున్నారు. కానీ తెలంగాణ ప్రజల పక్షాన ఎప్పటికీ పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే," అని



కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ కోసం బీఆర్ఎస్ మళ్లీ ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని, అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. "తెలంగాణ స్వాభిమానాన్ని కాపాడే పార్టీ బీఆర్ఎస్. అందరూ కష్టపడి పనిచేస్తే, ప్రజల మద్దతుతో మళ్లీ అధికారం అందుకోవడం ఖాయం," అని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై

# కేంద్రం కొరడా..

(మొదటి పేజీ తరువాయి..)

వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశామని తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించామని తెలియచేసింది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక శాఖ హెచ్చరించింది.

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22:

దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మెట్రోరైల్ సమయం పొడిగింపు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22:

హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించే పాసింజర్స్‌కు సమయాన్ని పొడిగిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు లాస్ట్ మెట్రో రైలు నైట్ 11 గంటలకు బయలుదేరి 12 గంటలకు గమ్యస్థానానికి రీచ్ అవుతుంది. ఇకపై చివరి మెట్రో రైలు 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యం చేరుకోనుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్‌ఐ స్టేషన్‌లలో మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచులు వీక్షించేవారికి.. ఆ మార్గాల గుండా ప్రయాణించేవారికి ఈ సౌకర్యం ఉపయోగకరం. మార్చి 22న నుంచి -2025 సీజన్ స్టార్ట్ అవుతున్న క్రమంలో మెట్రో ఈ సౌకర్యాన్ని కల్పించింది. మార్చి 22 నుంచి ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేవరకు ఆ స్టేషన్స్ గుండా లాస్ట్ ట్రైన్స్.. రాత్రి 12.15 గంటలకు స్టార్ట్ అయ్యి.. 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని మెట్రో యాజమాన్యం వెల్లడించింది. భారత్‌లో బిగ్ క్రికెట్ ఫెస్టివల్ "ఐపీఎల్-2025" మార్చి 22 నుంచే స్టార్ట్ అవుతోంది. ఫస్ట్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడుతున్నాయి. తెలంగాణలోని ఐపీఎల్ అభిమానులకు ఈసారి మాములు బోనాంజా కాదు.. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం ఈ సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది. హైదరాబాద్‌లో జరగనున్న 9 మ్యాచుల్లో 7 లీగ్ మ్యాచ్‌లు కాగా.. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు 2 ఉన్నాయి. ఉప్పల్‌లో ఈ ఆదివారం జరిగే తొలి మ్యాచ్‌లో హోమ్ టీమ్ సన్‌రైజర్స్.. రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్ మధ్యాహ్నం ప్రారంభమవుతుండగా.. హైదరాబాద్‌లో జరిగే మిగిలిన మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు స్టార్టవుతాయి. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్చి 27న లక్నో, ఏప్రిల్ 6న గుజరాత్, ఏప్రిల్ 12న పంజాబ్, ఏప్రిల్ 23న ముంబై, మే 5న ఢిల్లీ, మే 10న కోల్‌కతా టీమ్స్‌తో తలపడుతుంది. ఇక మే 20న క్వాలిఫయర్-1, మే 21న ఎలిమినేటర్ మ్యాచ్‌లు ఉప్పల్‌లో జరుగుతాయి.

# స్టాలింగ్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

• బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను : బండిసంజయ్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22: స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# నెలరోజులైనా మృతుల వెలికితీత ఏదీ

• ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై హరీష్ వ్యాఖ్య

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22: ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కార్మికులు చిక్కుకుపోయి నెల రోజులు గడుస్తున్నా వారు ఏమయ్యారో ఇప్పటికీ తెలియని పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కార్మికుడి మృతదేహాన్ని వెలికి తీయడం తప్ప మిగిలిన ఏడుగురి జాడ గుర్తించలేకపోయారని విమర్శించారు. పొట్ట కూటి కోసం వచ్చి ప్రమాదంలో చిక్కుకున్న వారిని తలుచుకుంటే గుండె తరుక్కుపోతోందన్నారు. వెలికితీతలో ఎందుకింత జాప్యం జరుగుతోంది. దీనిలో ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని అన్నారు. ఈ ప్రమాదానికి, బాధిత కుటుంబాలు అనుభవిస్తున్న తీవ్ర వేదనకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి అని అన్నారు.

## రూ.2లక్షల పైన ఉన్న వారికి

# రుణమాఫీ చేయం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22:

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యంగా రైతుల రుణమాఫీ అంశంపై చర్చ తీవ్ర స్థాయికి చేరుకుంది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన ప్రకటన హాట్‌టాపిక్‌గా మారింది. రూ.2లక్షల రుణమాఫీ పూర్తయిందని ఆయన ప్రకటించడంతో, విపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

**రూ.2లక్షల రుణమాఫీ పూర్తయింది: మంత్రి తుమ్మల**

అసెంబ్లీలో ప్రసంగించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చిందని స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ మేము రైతుల రుణభారం తగ్గించేందుకు కట్టుబడి ఉన్నాం. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రూ.2లక్షల లోపు రుణాలను పూర్తిగా మాఫీ చేసాం.ఇప్పటివరకు 25 లక్షల మంది రైతుల కుటుంబాలకు లబ్ధి చేకూరింది. దీనికి సంబంధించి రూ.20,616 కోట్లు జమ చేయడం పూర్తయింది.ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది రైతులకు ఆర్థిక ఊరట లభించిందని" మంత్రి వెల్లడించారు.ఆపై ఉన్న రుణాలను మాఫీ చేయాలన్న డిమాండ్‌కు ప్రభుత్వం మరోసారి సమీక్ష చేసి నిర్ణయం తీసుకుంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. అయితే, మంత్రి తుమ్మల ప్రకటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసహనం వ్యక్తం చేశారు. "రూ. 2 లక్షల పైగా రుణాలు ఉన్న రైతుల పరిస్థితి ఏమి టి?" అంటూ ప్రశ్నించారు. "ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది" అం టూ మండిపడ్డారు. మంత్రి ప్రకటన వాస్తవాలకు దూరంగా ఉందని, అసెం బ్లీ వేదికగా ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ అంశంపై నిరసన తెలియజేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. రుణమాఫీ అంశంతో పాటు, రైతు సంక్షేమంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. "కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తోంది" అని మంత్రి తుమ్మల చెప్పగా, "ప్రభుత్వ హామీలు నిలబెట్టుకోలేకపోతున్నాయి" అంటూ విపక్షం విమర్శలు గుప్పించింది. తెలంగాణ అసెంబ్లీలో మంత్రి తుమ్మల ప్రకటనతో రాజకీయ ఉత్కంఠ మరింత పెరిగింది. రాబోయే రోజుల్లో ఈ అంశంపై మరిన్ని పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది.

# ఇద్దరు వ్యాపారుల మోసం చేసిన కేటుగాడు

• అమెరికా డాలర్లు, గోల్డ్‌లతో పరారీ

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22:

ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం, 18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్సింగి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఆన్‌లైన్‌లో గోల్డ్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటారు. నల్లగండ్లకు చెందిన రఫీ మనీ ఎక్స్ఛేంజ్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వారిద్దరికీ స్టీఫెన్ అనే పేరుతో ఓ వ్యక్తి శుక్రవారం ఫోన్ చేశాడు. బంగారం, అమెరికన్ డాలర్లు కొంటానని చెప్పాడు. గచ్చిబౌలి సెంట్రో మాల్‌లో కలుద్దామని వారిని అక్కడికి రప్పించాడు. బాధితులను మాల్ లోపల ఓ రూమ్‌కి తీసుకెళ్లాడు కేటుగాడు. అనంతరం వారి నుంచి గోల్డ్ బిస్కట్లు, డాలర్లు తీసుకున్నాడు. వారిద్దరినీ అక్కడే ఉండమని, తాను వెళ్లి ఒక్క నిమిషంలో నగదు తెస్తానని చెప్పాడు. స్టీఫెన్ మాటలు నమ్మిన బాధితులిద్దరూ అక్కడే కూర్చుండిపోయారు. ఎంతకీ రాకపోవడంతో మాల్ మొత్తం వెతికారు. అయినా స్టీఫెన్ జాడ మాత్రం తెలియలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన చంద్రశేఖర్, రఫీ.. గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్టీఫెన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అతను ఎవరనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్టీఫెన్ పాత నేరస్థుడా లేదా కొత్తగా మోసాలు మొదలుపెట్టాడా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

# సైకో వీరంగం..

• రోడ్డుపై వెళ్లేవారిపై దాడి • పలువురికి గాయాలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22:

రోడ్డుమీదపోయే వారిపై ఇష్టమొచ్చిన విధంగా ఓ సైకో దాడి చేసిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఐటీ కారిడార్ సూర్య ఆస్పత్రి వద్దకు ఓ సైకో చేరుకున్నాడు. కాసేపు రోడ్డుపక్కన సైలెంట్‌గా కూర్చున నిందితుడు ఒక్కసారిగా రోడ్డుపైకి దూకేశాడు. పార్క్ చేసి ఉంచిన కార్లను రాళ్లు, కర్రలతో ధ్వంసం చేశాడు. రోడ్డుపై వెళ్తున్న ప్రతి వారిపైనా ఏకంగా కత్తితో దాడి చేశాడు. సైకో దాడిలో పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే పెద్దఎత్తున చేరుకున్న యువకులంతా అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఎంతకీ లొంగని సైకో వారికే చుక్కలు చూపించాడు. వెంటపడి మరీ యువకులను కత్తితో రక్తమ్నొచ్చేలా గాయపరిచాడు. ఎట్టకేలకు పట్టుకున్న స్థానికులు సైకోను చితకబాదారు. తాళ్లతో కట్టేసి పిడిగుద్దులు కురిపించాడు. దీంతో నిందితుడు స్పృహతప్పి పడిపోగా.. వెంటనే సమాచారాన్ని పోచారం సీఐ రాజు వర్మకు అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సీఐ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి

• కొమురవెల్లి మల్లికార్జునస్వామి

దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

సిద్దిపేట, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22:

బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొ న్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశానని. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలని డిమాండ్‌చేశారు. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతా నికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయన్నారు. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని కోరారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు. అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# జమిలి ఎన్నికలే అభివృద్ధి భారత్ కి సోపానం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి

తొర్రూరు ఫోకస్ న్యూస్ మార్చి 22

భారత్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే జమిలి ఎన్నికల నిర్వహణతోనే సాధ్యం అవుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి అన్నారు.
వన్ నేషన్ వన్ ఎలక్షన్ జనగామ మండల ప్రోగ్రామ్ కన్వీనర్ చెన్నోజు విజయకుమార్ అధ్యక్షతన శనివారం తొర్రూర్ పట్టణంలోని కిరాణం మర్చంట్ వెల్ ఫేర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సెమినార్ లో అయన మాట్లాడుతూ ప్రజాధనంతో పాటు ప్రభుత్వాల కార్యానిర్వహణ సమయం వృధా అవుతుందని అన్నారు. గత కాంగ్రెస్ పాలనలో దేశం ఆస్తిత్వం పాలుకావడానికి ప్రధానకారణం పార్లమెంట్ ఎన్నికలతో అసెంబ్లీ ఎన్నికల్లో ఆస్థిరత తీసుకరావడంతో దేశం ప్రతి రెండూనెలాలకొకసారి ఎన్నికల వాతావరణం లోకి అకారణంగా నెట్టివేయడం జరుగుతుందని దీనివల్ల దేశాభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ప్రజాస్వామ్యం పటిష్టంగా క్షేత్రస్థాయినుండి బలపడాలంటే జమిలి ఎన్నికలే




శరణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సెమినార్ లో దశమంత్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమా న్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జంజిరాల నాగరాజు, అసెంబ్లీ కో కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్ రావు, బిజెపి జిల్లా కార్యదర్శి మోడేపల్లి సోమన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్, బిజెపి అర్బన్ మండల అధ్యక్షుడు పైండ్ల రాజేష్,రూరల్ అధ్యక్షుడు గట్టు రాంబాబు, ఛాంబర్ ఆఫ్ కమర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, మాజీ ఎంపిటిసి సభ్యురాలు సాయిని ఝాన్సీ, రూరల్ ప్రోగ్రామ్ కన్వీనర్ నిమ్మల సంపత్, దేవరకొండ విష్ణు వర్ధన్, కో కన్వీనర్ లు దుపగుంట్ల విజయ, కొండా యాకన్న, మంగళపల్లి యాకయ్య, అలిసేరి రవిబాబు, బొచ్చు సురేష్, రాయ పురం రాజ్ కుమార్, కాగు నవీన్, గట్ల భరత్, నూకల నవీన్ యాదవ్, గంధం రాజు, కుమ్మరికుంట్ల శివ, గుండా సురేష్, చలపతి రాజు,శీలం శ్రీనాథ్, నడిగడ్డ సందీప్, వినయ్ శర్మ, కొంపల్లి హరీష్, జగదీశ్, విశాల్, గౌనె మహేష్, మార్క సందీప్, తేజస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# మంచినీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ మార్చి 22

మంచి నీటీ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అందరిపై ఉందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అన్నారు. శనివారం తోరూర్ పట్టణంలోని నెహ్రూ యువ కేంద్రం, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నీరు సకల జీవులకు జీవనాధారమని అన్నారు. ప్రసుత్తం బెంగుళూర్‌లో నీటి కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రతి నీటిబొట్టును జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని సూచించారు. భూమండలం మొత్తం 80 శాతం నీటితో నిండి ఉంది కానీ దానిలో అతికొద్ది శాతం మాత్రమే తాగేందుకు అనువైనదన్నారు. చెరువులను పూడ్చి అపార్ట్మెంట్లు కడుతున్నామని , వర్షపు నీరు భూమిలోకి ఇంకెందుకు వీలులేకుండా, రోడ్లు, బిల్డింగులతో భూమిని కప్పేస్తున్నామన్నారు. వీటన్నిటి ఫలితంగా, ఎంతోమంది ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందులను ఎదురుకుంటున్నారన్నారు. నీటి సంరక్షణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ అధ్యాపకులు శాంతి కుమార్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లూనార్ అఖిల్ నాయక్, అధ్యాపకులు సుజాత, రవీందర్ రెడ్డి , సునీల్, శ్రీనివాస్, వాల్యా నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.



# హోరాహోరీగా జరిగిన మార్కెట్ యార్డ్ వేలం పాట

ఫోకస్ న్యూస్ కౌడిపల్లి

మార్చ్ 22 కౌడిపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ వేలం పాటను స్పెషల్ ఆఫీసర్స్ ఎంపీడీవో టి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి జి వెంకటేశం( సెక్రటరీ), కరోబార్ బి ఎల్లం చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది వేలం పాటలో పాల్గొని అభ్యర్థులు డిపాజిట్ 10000 ముందస్తు చెల్లించడం జరిగింది, వేలంపాట అభ్యర్థులు మహమ్మద్ ఆలీ, ఎస్ కే షఫీ, చంద్రం ,సుభాష్ గౌడ్, రాజం కుమార్, గుడ్డముల్లా సాయి, వెంకటేశం లతో పోటా పోటీగా పెరగడం వలన చంద్రం సుభాష్ గౌడ్ ఆరు లక్షల పదివేలకు కైవసం చేసుకోవడం జరిగింది చట్టానికి విరుద్ధంగా పాల్పడకుండా గ్రామపంచాయతీ నిర్దేశించిన రుసుమును మాత్రమే వసూలు చేయవలసిందిగా చట్టానికి వ్యతిరేకంగా పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవంటూ పై అధికారులు చెప్పడం జరిగింది.

# ఎమ్మెల్యే వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో మృత్యుంజయ హెూమం



అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 22

పదరా మండలం మద్దిమడుగు గ్రామంలో వెలిసిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో మృత్యుంజయ హెూమం మద్దిమడుగు దేవస్థానం కమిటీ చైర్మన్ రాములు నాయక్ గారి ఆధ్వర్యంలో నిర్వహించినడం జరిగింది. ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం శక్తి శ్రమలు కూడా కట్టుకొని పనిచేస్తున్న అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు హైదరాబాదులో నిర్వహించిన గుండె శాస్త్ర చికిత్స ద్వారా ఆయన ఆరోగ్యం త్వరగా కుదట పడాలని ఏ మృతుంజయ హెూమము నిర్వహించడం జరిగిందని. ఈ అచ్చంపేట ప్రజలే తన దైవంగా భావిస్తూ పనిచేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణకు త్వరగా కుదటపడి మళ్లీ అచ్చంపేట ప్రజల సేవా కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ నియోజకవర్గం లో ఉన్నటువంటి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ శత్రు నాయక్ మల్లికార్జున్ సక్రు నాయక్ రాములు నాయక్ వెంకటరామ్ నాయక్ పాండు వినోద్ శ్రీనివాసులు నరసింహ రవి నాయక్ , సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు



మృత్యుంజయ హెూమం నిర్వహించారు.నల్లమల మద్దిమడుగు గ్రామంలో వెలసిన పిలిస్తే పలికే భక్తుల కొంగుబంగారం గా పిలువబడుతున్న శ్రీ పబ్బతి మద్దిమడుగు ఆంజనేయ స్వామి దేవాలయం లోఅచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనారోగ్యం నుండి త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని ఈరోజు మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో మృత్యుంజయ హెూమం నిర్వహించడం జరిగింది.

# అచ్చంపేట నియోజకవర్గం ను క్రీడా అభివృద్ధికి కృషి చేస్తా

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 11



అచ్చంపేట నియోజకవర్గంలోని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారం తో నల్లమల్ల క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాధికారత సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు అచ్చంపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గ ప్రజల ఆశ జ్యోతి మీ అభిమాన ఎమ్మెల్యే వంశీకృష్ణ త్వరలోనే కోలుకొని మీ ముందుకు వస్తారు అన్నారు అచ్చంపేట నియోజకవర్గంలో ఇప్పటికే ఐదు రాజీవ్ మినీ స్టేడియాలను మంజూరు చేయడం జరిగింది, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో వారి సూచనతో అచ్చంపేట నియోజకవర్గంలో క్రీడా ప్రాంగణాలు మరియు అన్ని రకాల . వసతులతో పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ స్టేడియం ను పది హెను కోట్లతో అభివృద్ధి చేయడం జరుగుతుంది. నల్లమల క్రీడాకారులకు పుట్టినిల్లు ఎంతో మంది క్రీడ కారులు రాష్ట్ర ,జిల్లా స్థాయి లలో రాణిస్తున్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చత్రు నాయక్,మల్లికార్జున్, మాజీ జిల్లా అధ్యక్షులు రాము, మరియు లక్ష్మణ్, పవన్, రాజా గోపాల్ , పాండు,జబ్బు వెంకటేష్ ,కృష్ణ, ప్రభాకర్, అనిల్, వినోద్, మహేష్, రాజు,పాల్గొన్నారు.

# పరీక్షల విధుల్లో అలసత్వం వద్దు - డీఈఓ రమేష్ కుమార్



అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మర్చి 11

అచ్చంపేట పట్టణంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సూచించారు. అచ్చంపేట పట్టణా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య, శ్రీ కాకతీయ పాఠశాలల పరీక్షా కేంద్రాల్లో రెండో రోజు జరుగుతున్న పదవ తరగతి హిందీ పరీక్షల నిర్వహణ తీరును శనివారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ పరీక్షల నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు,పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం,మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా,ఫ్యాన్లు,తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే,వెంటనే వైద్య సేవలు అందించేందుకు



ఓఆర్ఎస్,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి రెండోవ రోజు పరీక్షలకు మొత్తం 10,551 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 10,527 మంది విద్యార్థులు హాజరయ్యారని,99.77 హాజరు శాతం నమోదయ్యిందని,24 మంది విద్యార్థులు నేటి హిందీ పరీక్షకు గైర్హాజరైనట్లు డీఈవో రమేష్ కుమార్ తెలిపారు.ఆయన వెంట అచ్చంపేట మండల విద్యాధికారి జీవన్ కుమార్, స్ట్రాంగ్ టీచర్ రఘు వర్ధన్ రెడ్డి ఉన్నారు.

# ఐటీ టవర్ నిర్మాణ స్థలానికి సర్వే చేసి నివేదిక ఇవ్వండి

## -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లాలో ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి సర్వే చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.
శనివారం జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో ఐటీ టవర్ నిర్మాణం కోసం ఇదువరకు ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సంబంధిత స్థలం ఐటీ టవర్ నిర్మాణానికి అన్ని విధాలుగా అనువైనదేనా కాదా అనే విషయంపై పరిశీలించారు.
కలెక్టర్ మాట్లాడుతూ ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి మరోసారి సర్వే చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, సర్వే అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉమామహేశ్వర నిత్య అన్నదానానికి 25 వేల రూపాయల విరాళం ఇచ్చిన లక్ష్మి కుటుంబ సభ్యులు

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 22



శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం దర్శించుకున్న దేవరకొండ కి చెందిన లోటవత్ లక్ష్మి భర్త బీమా నాయక్ కుటుంబ సభ్యులు శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం దినదిన అభివృద్ధి చెందుతుందని,శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీర%శీ% మాధవరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి బాగా జరుగుతుంది అని ,ఇక్కడ అనునిత్యం భక్తులకు ఇబ్బంది కలగకుండా నిత్య అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నందుకు వారు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది .శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం లో నిత్యాన్నదానానికి 25000 (ఇరవై అయిదు వేల రూపాయలు ) విరాళం అందించారు,వారికి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీర%శీ% మధవరెడ్డి గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,వారికి శాలువాతో సన్మానించిన జూనియర్ అసిస్టెంట్ సతీష్, లక్ష్మయ్య పందుల దేవస్థానం సిబ్బంది, వారికి వారి కుటుంబానికి పార్వతీ పరమేశ్వరుల యొక్క అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

నేటి ఫోకస్ న్యూస్
ఆదివారం 23, మార్చి 2025




# బ్రిటన్ పార్లమెంట్ పురస్కారం
# మరువలేనిది: చిరంజీవి

## సోషల్ మీడియా వేదికగా ఆనందం పంచుకున్న చిరు

బ్రిటన్ పార్లమెంటు-లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో తనకు జరిగిన సత్కారంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఆనందం గురించి చెప్పేందుకు మాటలు సరిపోవంటూ.. తన ప్రయాణం లో భాగమైన కుటుంబ సభ్యులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలా షులకు కృతజ్ఞతలు తెలిపారు. యూకే పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, దౌత్యవేత్తలు, ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో.. నన్ను సత్కరించినందుకు హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం నేను అందుకోవడం సంతోషంగా ఉంది. ఈ గౌరవం నన్ను మరింత ఉత్సాహంగా ముందుకెళ్లేలా చేస్తుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సినీ రంగానికి, సమాజానికి చిరంజీవి చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం అందజేసింది. టాలీవుడ్ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్, 'విశ్వంభర' చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపాయి. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో చిరంజీవి నటిస్తున్నారు.



# మాతృత్వపు మాధుర్యం ఆస్వాధిస్తున్న దీపికా



## తల్లిగా షూటింగ్‌లో పాల్గొనడం సవాలే

అంటున్నదీపిక బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను' అని దీపికా చెప్పారు. దీపికా చివరిసారిగా 'సింగం అగైన్' లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు- గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.

# రజనీ స్ఫూర్తితో లూసీఫర్‌లో సన్నివేశం

## మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో

తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. 'మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ- సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించిందని చెప్పారు. రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' -ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తననెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు- చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు- చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు- తెలిపారు.






# బాలీవుడ్‌కు ఫిక్స్ అయిన తాప్సీ

## సొట్ట బుగ్గల సుందరి తాప్సీ పన్నుకు యాక్టింగ్ లైఫ్,

కెరీర్ ఇచ్చిందే సౌత్ ఇండస్ట్రీ. ముఖ్యంగా టాలీవుడ్ ఆమెకు స్టార్డమ్ ఇచ్చింది. ఝుమ్మందినాదంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ఢిల్లీ డాల్ ప్రభాస్, ధనుష్, వెంకటేశ్, గోపీచంద్, రవితేజ, మోహన్ లాల్, అజిత్ లాంటి సౌత్ స్టార్లతో జోడీ కట్టింది. అంతలో బాలీవుడ్ రమ్మంటే అక్కడకు వెళ్లిపోయింది. ఇక అప్పటి నుండి మేడమ్‌లో ఒరిజినాలిటీ- బయటకు వచ్చింది. నార్త్ బెల్ట్‌కు వెళ్లి టాలీవుడ్‌పై నోరు పారేసుకోవడంతో స్టార్స్‌తో నటించే ఛాన్స్ పోగొట్టు-కున్నట్లయ్యింది. బాలీవుడ్ వెళ్లాక లేడీ ఓరియెంట్ చిత్రాలతో పాపులర్ అయ్యింది తాప్సీ. పింక్, నామ్ షబానా, తప్పడ్, హసీనా దిల్ రుబా, బద్లా లాంటి సినిమాలో ఆమె ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ మధ్యలో తెలుగులో సినిమాలు చేసింది కానీ అవి పెద్దగా ఆడలేదు. ఆనందో బ్రహ్మ తర్వాత చేసిన ఏ తెలుగు సినిమా హిట్ కాలేదు. 2022 తర్వాత మిషన్ ఇంపాజిబుల్ చేశాక టాలీవుడ్ వైపు తొంగి చూడలేదు సొట్టబుగ్గలసుందరి. పూర్తి సేవలు బీటౌన్‌కే అందిస్తోంది. కెరీర్ స్టార్ట్ చేసిన దశాబ్దం దాటిన నార్త్ బెల్ట్‌లో త్రీ ఖాన్స్‌లో కేవలం షారూఖ్‌తో జోడీ కట్టింది తాప్సీ. సీనియర్ల కంటే జూనియర్లే బెటర్ అనుకుందేమో ఎక్కువగా యంగ్ హీరోలతో యాక్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు ప్రాజెక్టులున్నాయి. ప్రతీక్ గాంధీ సరసన హో లడకీ హై కహాన్. ఇస్వాక్ సింగ్‌తో గాంధారీ చేస్తోంది బ్యూటీ. రీసెంట్లీ- గాంధారీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. త్వరలో నెట్ ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మరీ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న తాప్సీ.. ఇక టాలీవుడ్ కు టాటా చెప్పేసినట్లేనా..అన్న ప్రచారం సాగుతోంది.

